క్లుప్తంగా

చెరువులు నింపాలి



తరిగొప్పుల: డ్యాంల ద్వారా సాగునీటిని విడుదల చేసి చెరువులను నింపాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి అన్నారు. ఈ మేరకు పెద్దచెరువు ఆయకట్టు రైతులతో కలసి శుక్రవారం డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ వెల్దండ రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేసి మండలకేంద్రంలోని పెద్ద చెరువును దేవాదుల నీటితో నింపాలని ప్రతాప్‌రెడ్డిని కోరడం జరిగిందని తెలిపారు. కాగా, సంబంధిత డీఈకి ఆయన ఫోన్‌చేసి నీటిని విడుదల చేయాలని సూచించడం జరిగిందని పేర్కొన్నారు. మంద చంద్రయ్య, బ్యంగి శివకుమార్,మైఖేల్ ,ఆయకట్టు రైతులు ఉన్నారు.

దయాకర్‌కు సేవారత్న అవార్డు



చిల్పూరు: మండలంలోని వంగాలపల్లి గ్రామానికి చెందిన కృషి సోషల్ సర్వీస్‌సొసైటీ ఫౌండర్, చైర్మన్ చిట్యాల దయాకర్‌కు అల్లిపురం, విశాఖపట్టణానికి చెందిన మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ శుక్రవారం సేవారత్న అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ మన కోసం జీవించడమే కాకుండా ఇతరుల జీవితాల్లో వెలుగు నింపేందుకు.. కృషి సోషల్ సర్వీస్ సొసైటీని స్థాపించి ఎన్నో కార్యక్రమాలను చేపట్టినందుకు సేవారత్న అవార్డుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకుని, నేడు సేవారత్నకు దయాకర్ ఎంపికవడంతో పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కృషి

రఘునాథపల్లి: టీడీపీ బలోపేతానికి కార్యకర్తలు అవిశ్రాంతిగా కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు బొక్క రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద పార్టీ నాయకులతో కలిసి ఆయన టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. టీడీపీ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరికి ప్రమాద బీమా సౌకర్యం ఉందన్నారు. తెలంగాణలో టీడీపీ పూర్వవైభవంలోకి రానుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా నాయకులు ఎడ్ల మల్లేశం, ఎండీ జహంగీర్, ఉమ్మగోని నర్సయ్య, కొంగరి నర్సింగరావు, కొమురాజీ, తానాజి, సత్తయ్య, యాదగిరి, శ్రీనివాస్, మధుసూదన్, ఉపేందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

‘ప్రజాసంక్షేమమే ధ్యేయం’

జఫర్‌గఢ్: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అన్నెపు అశోక్ అన్నారు. మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో సీడీఎఫ్ ద్వారా మంజూరైన రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి ప్రభాకర్, నాయకులు చిట్టిమళ్ల కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ చిలువేరు శివయ్య, పార్టీ గ్రామ అధ్యక్షుడు రాపర్తి చంద్రయ్య, గద్ద కొంరయ్య, నక్క అజయ్ పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్‌కు మరమ్మతు చేయించండి



దేవరుప్పుల: మండల కేంద్రంలోని జనగామ–సూర్యాపేట రహదారిలోని సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పులిగిళ్ల వెంకన్న ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సత్వరమే చర్యలు చేపట్టాలని సదరు యంత్రాంగంతో మాట్లాడినట్టు ఆయన పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ మండల నాయకులు లొడంగి అశోక్, తోటకూరి సంతోష్, కారుపోతుల విజయ్, ఆకుల సంతోష్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ తదితరులు ఉన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

చిల్పూరు: నూతనంగా ఎన్నికైన బూత్ అధ్యక్షులు ఇక నుంచి పార్టీ బలోపేతానికి బాధ్యతగా పని చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్ అన్నారు. మండలంలోని రాజవరం గ్రామంలో శుక్రవారం నాలుగు బూత్‌లకు అధ్యక్షులుగా కన్నెబోయిన అశోక్, ముక్కెర శ్రవణ్‌కుమార్, రంగు సంపత్, మారబోయిన రాకేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కట్ల అనిల్, సుదర్శన్, ముక్కెర సంపత్, బత్తిని సాయి తదితరులు పాల్గొన్నారు.

‘బైపాస్’ అంధకారం

వరంగల్–హైదరాబాద్ ప్రధాన జాతీయ రహదారి.. జనగామ మండలం యశ్వంతాపూర్ బైపాస్(జంక్షన్)లో అంధకారం అలుముకుంది. సుమారు రెండు నెలలుగా బైపాస్ ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం పనిచేయకపోవడంతో చిమ్మచీకటితో ప్రమాదాలు జరుగుతున్నాయి. వరంగల్ నుంచి వచ్చే వాహనాలు బైపాస్ సమీపానికి వచ్చే వరకు ఇండికేషన్‌గా ఉన్న లైటింగ్ లేక ఎదురెదురుగా వచ్చే క్రమంలో ఢీకొంటున్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారుల నిర్లక్ష్యం.. వాహన చోదకులకు యమగండంగా మారింది.

– జనగామ



చిమ్మచీకటిలో యశ్వంతాపూర్ బైపాస్ జంక్షన్

హక్కుల సాధనకు పోరాడాలి

టీఆర్‌ఆర్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోపి

బచ్చన్నపేట: రజకులు తమ హక్కుల సాధన కోసం ఏకమై పోరాడాలని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోపి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో నూతన మండల అధ్యక్షుడిగా బండనాగారం గ్రామానికి చెందిన ఆరేళ్ల భాస్కర్‌ను ఏకగ్రీవం చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకు అందరూ ఒకే తాటిపైకి రావాలని అన్నారు. ఈ నెల 29న జిల్లా కేంద్రంలో తలపెట్టిన మహాసభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిన్నాలపురం జలేందర్, సలహాదారులు మడలిపాటి రమేష్, దేవరకొండ మల్లేశం, నాయకులు పోచంపల్లి నాగరాజు, శివకుమార్, మిన్నాలపురం శ్రీధర్ పలువురు పాల్గొన్నారు.



నియామక పత్రం అందుకుంటున్న మండల అధ్యక్షులు ఆరేళ్ల భాస్కర్

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలి



మొక్కను నాటుతున్న ఏసీపీ నర్సయ్య

- వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య

పాలకుర్తి టౌన్: శాంతిభద్రత పరిరక్షణకు కృషి చేయాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి రికార్డులను పరిశీలించారు. రిజిస్టర్ నిర్వహణ, కేసుల విచారణపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్‌స్టేషన్‌లో కేసులు పెండిగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. నేరాలు, దందాలను అరికట్టేందుక కృషి చేయాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో మొక్కను నాటారు. కార్యక్రమంలో సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్సై పవన్‌కుమార్, లింగారెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



జఫర్‌గఢ్: ఆర్థికసాయం అందజేస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: మండలంలోని తిడుగు గ్రామానికి చెందిన శ్రీరాముల సమ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి రూ. 5 వేల సాయం అందించారు. ఈ సందర్భంగా మృతుడి చిత్రపటానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగేల శ్రీరామ్, మండల అధ్యక్షుడు శ్రీరాముల నవీన్, ప్రధాన కార్యదర్శి సింగారపు యాకయ్య, కంబోజి మహాదేవ్, శ్యామ్, సతీష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం అందజేత

లింగాలఘణపురం: మండలంలోని నేలపోగులలో ఇటీవల కట్ల అబ్బమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబాన్ని సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య శుక్రవారం పరామర్శించి క్వింటాల్ బియ్యం అందజేశారు. ఆయనతో పాటు కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ప్రవీణ్, నాయకులు నాగరాజు, అశోక్, కొంరయ్య, సత్తయ్య, మల్లయ్య, సోమయ్య, సత్తయ్య, హరీశ్, ఎల్లమ్మ తదితరులు ఉన్నారు.

గోపాలమిత్ర సేవలు వినియోగించుకోండి

లింగాలఘణపురం: గ్రామాల్లో పాడిరైతులు గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలని డాక్టర్ జితేందర్‌నాయక్, అనిత కోరారు. శుక్రవారం మండలంలోని నాగారంలో డీఎల్‌డీఏ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం ఏర్పాటు చేసి గర్భకోశ వ్యాధులకు చికిత్సలు అందించారు. ఆడదూడలు పుట్టేందుకు ప్రత్యేక వీర్యం అందుబాటులో ఉందని, అవగాహనతో సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్‌వైజర్ జయపాల్‌రెడ్డి, ఎల్ఎస్ఏ అనిల్, గోపాలమిత్రలు హరిబాబు తదితరులు వైద్య సేవలు అందించారు.

ఎండీఆర్‌టీకి యాదగిరి మూడోసారి ఎంపిక



యాదగిరిని సన్మానిస్తున్న మేనేజర్ తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రపంచ స్థాయి గుర్తింపు కలిగిన ఎండీఆర్‌టీ (మిలియన్ డాలర్ రౌండ్ టేబుల్ మీటింగ్)కి స్టేషన్‌ఘన్‌పూర్ ఎల్ఐసీ బ్రాంచికి చెందిన మండలంలోని శివునిపల్లి నివాసి గోరంతల యాదగిరి వరుసగా మూడోసారి ఎంపికయ్యాడు. ఈ మేరకు ఘన్‌పూర్ ఎల్ఐసీ బ్రాంచిలో యాదగిరిని బ్రాంచి మేనేజర్ జయమోతీలాల్ తదితరులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ యూఎస్ఏలో జరిగే ఎండీఆర్‌టీకి యాదగిరి వరుసగా మూడోసారి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. యాదగిరి ఎల్ఐసీ ఏజెంట్‌గా విశేష సేవలు అందిస్తున్నారని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇన్సూరెన్స్‌పై అవగాహన కల్పిస్తూ అధిక మందికి మెరుగైన పాలసీలు అందిస్తున్నారన్నారు. అతని కృషిని గుర్తించి ఎండీఆర్‌టీకి ఎంపిక చేశారన్నారు. కార్యక్రమంలో జనగామ బ్రాంచి ఎస్‌బీఎం హరిలాల్, ఏబీఎం దునిలాల్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ సదాకోటి, ఎల్ఐసీ ఉద్యోగులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

మచ్చలేని రాజనీతిజ్ఞుడు మన్మోహన్



నర్మెట: నివాళులర్పిస్తున్న నాయకులు



రఘునాథపల్లిలో..



కొడకండ్లలో..

మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుది శ్వాస విడిచారు. కాగా, జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు శుక్రవారం ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించాయి. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆర్థిక స్వేచ్ఛకు ఆద్యుడు, ప్రపంచం మెచ్చిన రాజనీతిజ్ఞుడు, మచ్చలేని వ్యక్తిత్వానికి ప్రతీక మన్మోహన్ సింగ్ అని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే జనగామ పట్టణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి న్యాయవాదులు పూలమాల వేసి నివాళులర్పించారు.

– సాక్షి నెట్‌వర్క్



తరిగొప్పులలో..



జఫర్‌గఢ్: నివాళులర్పిస్తున్న నాయకులు



జనగామ రూరల్: నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



బచ్చన్నపేటలో..

అనాథాశ్రమంలో అన్నదానం



జనగామ: క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకుని దాత విజయ్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజరాజేశ్వరి అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం కేక్‌కట్ చేసిన అనంతరం అన్నదానం నిర్వహించారు. వృద్ధుల సమక్షంలో పండుగ జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ అధ్యక్షుడు జోగు భాస్కర్, వినయ్, ఉదయ్, రంజిత్, నలిన్, మను తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు సెలవు వర్తించదా..?

జనగామ రూరల్: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌కు నివాళిగా పాఠశాలలకు సెలవు దినంగా ప్రభుత్వం ప్రకటిస్తే, పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలకు వర్తించదా అని ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు చిలువేరు అభి విమర్శించారు. శుక్రవారం పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహిస్తున్న యజమాన్యాలను ఆయన ప్రశ్నించారు.

వ్యవసాయ ఉత్పత్తులకు రుణాలు

- గిట్టుబాటు ధర లేనప్పుడు గిడ్డంగుల్లో నిల్వకు అవకాశం
- సంచాలకురాలు డాక్టర్ జ్యోతి

రఘునాథపల్లి: వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో గిట్టుబాటు ధర లేదనుకుంటే వాటిని గిడ్డంగుల్లో నిల్వ చేసి ఏడు నుంచి ఎనిమిది శాతం వడ్డీతో రుణాలు పొందవచ్చని జాతీయ మొక్కల ఆరోగ్య యజమాన్య సంస్థ హైదరాబాద్ సంచాలకురాలు డాక్టర్ పి.జ్యోతి అన్నారు. ‘గిడ్డంగుల్లో నిల్వ చేసిన వ్యవసాయ ఉత్పత్తులపై రుణాల పథకాలు’ అనే అంశంపై శుక్రవారం శ్రీమన్నారాయణపురంలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉత్పత్తులు విక్రయించినప్పుడు రుణం కూడా ఇతరులకు బదిలీ అవుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఏరువాక కేంద్రం, భువనగిరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్‌కుమార్ యాసంగి పంటల్లో అధిక దిగుడికి పాటించాల్సిన మెలకువలను వివరించారు. అనంతరం రైతులతో కలిసి జనగామలోని గిడ్డంగులను సందర్శించారు. కార్యక్రమంలో దేశ్‌పాండే బీసీఐ ప్రతినిధులు వెంకటేశ్వర్లు, అబ్బయ్య, చంద్రశేఖర్, యంగ్ ప్రొఫెషనల్స్ వేణు, విజయకాంత్, రూపా, అభ్యుదయ రైతులు రమేష్, సమ్మయ్య, శేఖర్, బీరయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి

- ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్

జనగామ రూరల్: సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన సమ్మెకు మద్దతు పలుకుతూ వారు నిర్వహిస్తున్న దీక్ష శిబిరంలో శుక్రవారం మాట్లాడారు. ఏళ్ల తరబడి చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్న వారి సమస్యలను సీఎం అర్థం చేసుకుని న్యాయం చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్, ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్, యాదాద్రి భువనగిరి జిల్లా బాధ్యులు దామెర బాబురావు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశారదన్ మహరాజ్

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జీపీ ఉద్యోగులు, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని జీపీ ఉద్యోగులు, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, కార్యదర్శి రాంచందర్ కోరారు. ఈ మేరకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డికి గురువారం ఘన్‌పూర్‌లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని, పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందించాలని కోరారు. కాగా, రంగారెడ్డి మాట్లాడుతూ సీపీఎం తరఫున సీఎం రేవంత్‌రెడ్డికి దృష్టికి తీసుకెళ్లి కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు రాంచందర్, శ్రీను, సుందర్, వెంకట్‌రెడ్డి, కరుణాకర్, గుర్రం లాజర్ పాల్గొన్నారు.

మన్మోమోహన్ ఆశయాలను కొనసాగించాలి

దేవరుప్పుల: భారత దేశంలోని కూలీల సంక్షేమం కోరి ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆశయాలను కొనసాగించే క్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల హక్కులను అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిషత్ వద్ద జీపీ కార్మికులకు చేపట్టి నిరసన దీక్షల సందర్భంగా మన్మోహన్‌సింగ్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులర్పించి మాట్లాడారు.



స్టేషన్‌ఘన్‌పూర్: వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జనగామలో..

జనగామ రూరల్: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకుడు మల్లాచారి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా తన సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు పగిడిపెల్లి మల్లేష్, కారోబార్లు తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలి

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేసి వేతనాలు పెంచాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు తేలుకంటి మురళి కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో ఆయన మాట్లాడారు. నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న జీపీ సిబ్బందిపై ప్రభుత్వాలకు చిన్న చూపు తగదన్నారు. శ్రీనివాస్, ప్రభాకర్, బాబుగౌడ్, నాగయ్య, శ్రీనివాస్, అశోక్, దయాకర్, కిష్టయ్య పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి..

పాలకుర్తి: గ్రామ పంచాయతీ సిబ్బందికి పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వారు సమ్మె చేపట్టారు. నాయకులు సోమయ్య, రాములు, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఏడాది గడచినా పింఛన్ పెంచకుండా మోసం



వృద్ధులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది ఆసరా లబ్ధిదారులకు పింఛకుండా మోసం చేస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని మాధాపురం, సీతారాంపురం తదితర గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు వచ్చిన ఆయనను సీతారాంపురంలో వృద్ధులు ఆసరా ఫించన్ ప్రభుత్వం ఇంకా పెంచలేదని వాపోయారు. ఈ విషయమై స్పందించిన ఆయన మాట్లాడారు. కేసీఆర్‌ను పెద్ద కొడుకులా ఆసరా ఫించన్‌దారులు ఆదరించిన క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి డబుల్ చేస్తామనే సరికి నమ్మి మోసపోయిన మీ వాగ్దానం అమలు విషయంలో త్వరలో ఉద్యమిస్తామన్నారు. పల్ల సుందర్‌రామిరెడ్డి, బస్వ మల్లేషమ్, రామ్‌సింగ్, మడికొండ ఎల్లయ్య, బస్వ వెంకన్న, చింత రవి, ఏల సుందర్, తాటిపెల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి నివాళి



చిల్పూరు: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందడం పట్ల మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన నా ఆలోచన, రైతు నేస్తం కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి శుక్రవారం పెన్నుతో చిత్రాన్ని గీసి నివాళులర్పించారు.

‘బస్టాండ్ స్థలంలో ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇవ్వొద్దు’

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో ప్రైవేట్ వ్యక్తుల ఇళ్ల నిర్మాణానికి గ్రామ పంచాయతీ ద్వారా ఎలాంటి అనుమతులు ఇవ్వొద్దని వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు కోరారు. ఈ మేరకు స్థానిక జీపీ కార్యదర్శి రాజేశ్వర్‌కు శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుల్లా మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య, సీపీఎం మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎస్ శ్రీధర్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవం

జఫర్‌గఢ్: సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు జువారి రమేశ్ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో ఎర్రజెండా చిరస్థాయిగా నిలువనుందని అన్నారు. ఎన్నో ప్రజా పోరాటాలు చేపట్టి పేద, కార్మిక, కర్షకులకు అండగా నిలిచిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పెండ్యాల సమ్మయ్య, ఎండీ యాకుబ్‌పాష, ఎండి జాఫర్, మంద బుచ్చయ్య, రడపాక సత్తయ్య, బుల్లె దూడయ్య, ముసలయ్య, కలకోట ప్రభాకర్, రాములు, రవి, సతీష్, మధు, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రమేశ్

సఖి కేంద్రానికి మహిళ అప్పగింత

జనగామ రూరల్: మతిస్థిమితం కోల్పోయి ఆత్మహత్య చేసుకుంటాననంటూ రైలులో చికాకు పెట్టిన మహిళను రైల్వే పోలీసులు తోటి ప్రయాణికుల సహకారంతో సఖి కేంద్రానికి అప్పగించారు. వివరాలు.. శుక్రవారం భువనేశ్వర్‌కు చెందిన కల్యాణి సాహు కుమారుడితో కాజీపేట నుంచి సికింద్రాబాద్‌కు ఈస్ట్‌కోస్ట్ రైలులో ప్రయాణిస్తుంది. మతిస్థితిమితం లేని ఆమె ఆత్మహత్య చేసుకుంటానని అంటుండటంతో తోటి ప్రయాణికులు డయల్ 100కు ఫోన్ చేసి తెలిపారు. జనగామ డీఓఆర్పీ, జీఆర్పీ, పీసీ రఘువేందర్, ఎస్సై రాజేశ్, సిబ్బంది జనగామ రైల్వేస్టేషన్‌లో కల్యాణి సాహును గుర్తించి స్థానిక సఖి సెంటర్‌కు తరలించారు. అనంతరం భువనేశ్వర్‌లో ఉంటున్న కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.



సఖీ కేంద్రానికి మహిళను అప్పగిస్తున్న పోలీసులు